ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

24 గంటల కరెంటే ఉండాలి..

ముథోల్, నవంబర్ 20 : రైతులకు ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల కరెంటుతో నే సంతోషంగా ఉన్నాం. పంటలు కళకళలాడుతున్నాయి. కాంగ్రెస్‌లో 3 గంటల కరెంటు, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టమనడం సిగ్గుచేటు. దీంతో రైతులపై భారం పడుతది. రైతులు పూర్తిస్థాయిలో నష్టపోతారు. మళ్లీ తెలంగాణ వందేళ్ల వెనక్కి వెళ్తది. రాత్రుల్లో మోటర్ల దగ్గర ఉండే పరిస్థితి వస్తది. తెలంగాణ లో మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలి, మా ఇబ్బందులు దూరమవుతాయి.

- సాయిలు, బ్రహ్మణిగావ్, ముథోల్.

భూమాత పోర్టల్ వస్తే రైతుకు నష్టం..

సారంగాపూర్, నవంబర్ 20 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి పథకాన్ని రద్దు చేసి భూమాత పోర్టల్‌ను ప్రవేశపెట్టడం మూలంగా రైతులకు తీవ్ర నష్టం జరుగుతది. భూమాత ప్రవేశపెడితే మళ్లి పట్వారీ వ్యవస్థ వస్తది. దీంతో రైతుల భూముల్లో పట్వారీలు అవసరమైనకు పాల్పడి అసలైన రైతులకు వేరే రైతులకు పట్టామార్పిడి చేయడం మూలంగా రైతు నష్టపోతాడు. కేసీఆర్ ప్రవేశపెట్టిన ధరణి మూలంగా అసలైన రైతుకు భూమి చెందుతది. ధరణి ఉంటేనే రైతులు సంతోషంగా ఉంటరు.

- బాబన్న, రైతు, జామ్

ఇప్పుడిచ్చే కరెంటే మంచిగున్నది..

బజార్‌హత్నూర్, నవంబర్ 20 : కాంగ్రెస్ సోళ్లు రైతన్నలను తప్పు పట్టిస్తున్నరు. మూడు గంటల కరెంటే చాలని రేవంత్‌రెడ్డి చిల్లరగా మాట్లాడడం సరికాదు. 10 హెచ్‌పీ మోటర్‌తో మూడు గంటల్లో పొలానికి నీరు పారించవచ్చని చెప్పడం అవివేకం. రేవంత్‌రెడ్డికి వ్యవసాయం చేస్తే తెలుస్తది. 10 హెచ్‌పీ మోటర్లు వ్యవసాయానికి వాడుతరో లేదో కూడా తెలియని పరిస్థితి వారిది. కాంగ్రెస్ పాలనలో కరెంట్ కో సం సానా గోసపడ్డం. అర్ధరాత్రి వెళ్లి పొలానికి నీళ్లు పెట్టేది. తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల కరెంట్‌తో మా కష్టాలు తీరాయి. ముందట సోయా తర్వాత ధనియాలు ఆ తర్వాత జొన్న పంట వేస్తా.

- గాండ్ల రమేశ్, రైతు, బజార్‌హత్నూర్.

కాంగ్రెస్‌కు ఓటిస్తే చేటే..

దిలావర్‌పూర్, నవంబర్ 20 : కాంగ్రెసోళ్లు ఏ ఊరికి వెళ్లినా మూడు గంటల కరెంటు ఇస్తామని, 10 హెచ్‌పీ మోటర్లు వాడితే సరిపోతాయని చెబుతున్నరు. మూడు గంటల కరెంట్ ఇస్తే ఎప్పుడిస్తారో తెలియదు. మూడు గంటల భూమి కూడా పారదు. తమ వద్ద ఉన్న 5 హెచ్‌పీ మోటర్లను తీసేసి 10 హెచ్‌పీ మోటర్లు పెడితే ఆర్థిక భారం పడుతది. రైతులందరు కలిసి ఇచ్చిన మూడు గంటల్లోనే మోటర్లను ఆన్ చేస్తే సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోతుంది. ఇలా చేస్తామన్న కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రైతులకు చేటు అవుతది. మా బతుకులు ఆగం చేయాలని కాంగ్రెస్ పార్టీ చూస్తున్నది.

- చంద్రశేఖర్, రైతు, గుండంపల్లి.

24 గంటల కరెంట్‌తోనే మూడు పంటలు

మా కుటుంబానికి 16 ఎకరాల భూమి ఉన్నది. మేము వ్యవసాయ బావి నీటిని 5 హెచ్‌పీ మోటర్‌తో నీళ్లు ఇచ్చుకుంటు న్నాం. ప్రభుత్వం అమలు చేస్తున్న 24 గంటల ఉచిత విద్యుతతో మేలు జరుగుతున్నది. భూమి విస్తీర్ణం ఎక్కువ ఉన్నా కూడా మాకు 10 హెచ్‌పీ మోటర్ అవసరం రాలేదు. గతంలో కరెంట్ సమస్యతో, నీటి సమస్యతో పంటలు పండక అప్పులే మిగేలేవి. తెలంగాణ వచ్చాక దిగుబడులు పెరిగి, ఆర్థికంగా నిలదొక్కుకున్నాం. ఈ ఏడాది 200 క్వింటాళ్ల వరకు పత్తి, 20 క్వింటాళ్ల సోయా, 30 క్వింటాళ్ల జొన్నలు, 10 క్వింటాళ్ల కందులు వస్తా యని భావిస్తున్నాం. అలాగే రెండెకరాల్లో మిర్చి కూడా బాగున్నది. మొత్తానికి ఇప్పుడు ఏడాదికి రూ.10 లక్షల ఆదాయం వస్తున్నది. రైతులపై కాంగ్రెస్ విధానాలను వ్యతిరేకిస్తున్నాం. మేము బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని కోరుతున్నాం.

- భీమనవేని వెంకటేశ్, తంతోలి, ఆదిలాబాద్ రూరల్.

మళ్లీ పాత రోజులొస్తయ్..

దిలావర్‌పూర్, నవంబర్ 20 : కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ పాత రోజులను తీసుకొవచ్చేందుకు కుట్ర పన్నుతున్నది. కేసీఆర్ సీఎం అయిన తరువాత 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తున్నడు. మా బతుకులు బాగుండడం కాంగ్రెస్ పార్టీకి ఇష్టం లేదు. కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే మూడు గంటల కరెంట్, 10 హెచ్‌పీ మోటర్లను పెట్టిస్తామని చెబుతున్నది. మూడు గంటల కరెంట్‌తో నాకున్న ఐదెకరాల భూమిలో మూడు గంటలు కూడా పారదు. 10 హెచ్ పీల మోటర్లు పెడితే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ పేలి మోటర్లు కాలిపోయి పంటలు ఎండి పోతాయి. రైతులు రోడ్డెక్కి కరెంట్ కోసం ధర్నాలు చేయాల్సి వస్తది. కాంగ్రెస్ పాలన లో చాలా మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న రు. పాత రోజులు తీసుకొచ్చేం దుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తున్నది. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంలోని ప్రభుత్వం వల్ల 24 గంటల కరెంట్‌తో పంటను మంచిగ పండించుకుంటున్నం. మా బతుకులు ఇప్పుడిప్పుడే బాగుపడుతున్నాయ్.

- నంద ముత్యం, రైతు, దిలావర్‌పూర్.

కరెంట్‌పై కాంగ్రెస్‌ది కుట్రే

వ్యవసాయానికి మూడు గంటలెట్లా సరిపోతది

● 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుమంటున్నరు.. మరి డబ్బు లెవ్వడియ్యాలె? ● మాపై ఎందుకింత కక్ష..
● కాంగ్రెస్ నేతల తీరుపై అన్నదాతల ఆగ్రహం ● 24 గంటల కరెంట్‌చ్చే బీఆర్ఎస్‌నే గెలిపించుకుంటమంటున్న భూమి పుత్రులు

ప్రజల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ ఎన్నికల్లో ఎలాగైనా లబ్ధి పొందాలని తప్పుడు హామీలు.. ఝూటా మాటలపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓ నాయకుడు ధరణి పోర్టల్‌ను తీసేస్తామని, మరొకడు 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదని.. మూడు గంటలే సరిపోతుందని, 10 హెచ్‌పీ మోటర్లు వాడాలంటు మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారంటూ మండిపడుతున్నారు. నీంపల్లి కేసీఆర్ 24 గంటల కరంట్‌తో వ్యవసాయాన్ని పండుగలా మార్చగా.. హస్తం పార్టీకి కక్ష మండుతున్నాయంటూ దుమ్మెత్తిపోస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం రైతుబంధు, రైతుబీమా, ధరణి పోర్టల్‌లాంటివి అమలు చేస్తుండగా, ఈ పథకాలను రద్దు చేసి వాటి స్థానంలో కొత్త పథకాలు అమలు తీసుకొస్తామంటూ మోసపూరితమైన మాటలు చెబుతుండడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. నిరంతరాయంగా అందుతున్న కరంటుతో రైతులు మూడు పంటలు పండించుకొని ఆర్థికంగా బలపడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో పగలు, రాత్రి అన్న తేడా లేకుండా రైతులంతా పంట పొలాల్లోనే కాపు కాసేవారు. అర్ధరాత్రి కరంటు కోసం వెళ్లి బనకే కనీస మంచి రైతులు పాము కాటుకు గురై మరణించిన ఘటనలు అనేకం. కరంటు కోసం రోడ్డెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేసేవారు. కానీ తెలంగాణ ఏర్పడి కేసీఆర్ సీఎం అయిన తర్వాత వ్యవసాయ స్వరూపమే మారిపోయింది. సాగుకు నిరంతర ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ కీర్తిగడించింది. దీనిని జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు కుట్రలకు దిగుతున్నారు. కాంగ్రెసోళ్లు ఎన్ని కుట్రలు చేసినా.. వారి ఝూటా మాటలను ఎవరూ నమ్మరని, 24 గంటల కరంటు ఇచ్చే బీఆర్ఎస్ సర్కారునే మళ్లీ గెలిపించుకుంటామని భూమి పుత్రులు స్పష్టం చేస్తున్నారు.

- అదిలాబాద్/నిర్మల్, నవంబర్ 20(నమస్తే తెలంగాణ)

పసిడి పంటలు పండిస్తున్నాం..

తాంసి, నవంబర్ 20 : 24 గంటల ఉచిత కరెంటుతో పసిడి పంటలు పండిస్తు న్నాం. కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవంత్ రెడ్డికి వ్యవసాయం మీద కనీస అవగాహన లేదు. చిన్న, సన్నకారు రైతులు 10 హెచ్‌పీ మోటర్లు వాడరు అనే విషయాన్ని గుర్తించాలే. రేవంత్‌రెడ్డి అలాంటి పనికిమాలిన మాటలు మాట్లాడడం సరికాదు. నాకు ఎనిమిదెకరాల భూమి ఉంది. ఇందులో వరి వేస్తాను. రెండు, మూడు రోజులకోసారి నీరు పారిస్తా. అవసరమైతే వీలున్న సమయంలో నేను పొలానికెళ్లి నీరు పెడతా. నాకు 5 హెచ్‌పీ మోటరుతో పంటలకు సరిపడా నీరందిస్తున్నా. బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల కరెంట్ రైతులకు ఉచితంగా ఇస్తుంటే కాంగ్రెసోళ్లు ఓట్ల కోసం ఇలా రైతులంతో రాజకీయం చేస్తున్నారు. వ్యవసాయం మీద అవగాహన లేని కాంగ్రెస్ పార్టీ నాయకులకు రైతుల పని, వారి అవసరాలు ఎలా తెలుస్తయ్. అందుకే 24 గంటల ఉచిత విద్యుతను సరిపోవా చేసే కేసీఆర్ ప్రభుత్వానికే అండగా ఉంటాం.

- సంజీవరెడ్డి, యువరైతు, భోదడ్, తలమడుగు మండలం.

కాంగ్రెస్ హయాంలో కరెంట్ కోతలు

దస్తురాబాద్, నవంబర్ 20 : కాంగ్రెస్ హయాంలో కరెంట్ కోతతో అవస్థలు పడ్డాం. ఎకరం, రెండెకరాలు పారుడే కష్టంగా ఉండేది. 24 గంటల కరెంట్ ఇస్తే 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లతో నీరు పారుతున్నది.10 హెచ్‌పీ మోటర్లకు ఖర్చు ఎక్కువ అవుతది. బోర్లు ఎండిపోయే పరిస్థితి వస్తది. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు కావు. 3 గంటల కరెంట్ ఇస్తే పొలాలకు నీళ్లు సరిపోవే పంటలు ఎండిపోతాయి. కరెంట్ కష్టాలు మళ్లీ మొదలైతయ్. రైతులు ఇబ్బందిపడే ఆగం అయ్యే ప్రమాదం ఉన్నది.

- సింగరి రాజన్న, రైతు, భూత్కూర్.

ఎకురం పొలం పారదు..

బోథ్, నవంబర్ 20 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇస్తామంటున్న మూడు గంట కరెంట్‌తో ఎకరం పొలానికి నీరు పారదు. బోరుబా వుల్లో నీరున్న కరెంటు లేక పంటలు క నీరందే అవకాశం ఉండదు. ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల ఉచిత కరెం ట్‌తో అవసరం ఉన్నప్పుడల్లా పంటలకు నీటి తడులు పెట్టు కుంటున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే, రెం డు, మూడు పంటలు పండించుకుంటున్నాం. మాకు సాగునీటి సౌకర్యం లేకపోవడంతో బోరుబావుల కిందనే పండించుకుంటు న్నాం. 24 గంటలు కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వమే రైతాంగానికి మేలు.

- లయినవేణి పోశెట్టాదింగు, రైతు, అందూర్.

3 గంటల కరెంట్ సరిపోదు

జైనథ్, నవంబర్ 20 : కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తే రైతాంగానికి మూడు గంటల కరెంట్ సరిపోతదని చెబుతున్నరు. మూడు గంటల కరెంటు అసలే సరిపోదు. 24 గంటల కరెంట్ ఉచితంగా ఇస్తున్న ముఖ్యమంత్రిగా మళ్లీ కేసీఆర్‌ను గెలిపిస్తం. ఎందుకంటే నాకు మూడెకరాల భూమి ఉంది. గతంలో వర్షధారంపైనే ఒకటే పంట వచ్చేది. సాత్నాల ప్రాజెక్టు కుడి కాలువల ద్వారా బ్యాలెన్సింగ్ లక్ష్మీపూర్ రిజర్వాయర్‌లో నీరు నిల్వ చేసి చిన్న కాలువ ద్వారా సాగు నీరుకు సరందిస్తున్నారు. ప్రస్తుతం నేను రెండు పంటలు పండిస్తున్న. తెలంగాణ సర్కారుకు రుణపడి ఉంటా.

-గోర్కర్ ప్రకాశ్, రైతు, ఉమ్రి గ్రామం, జైనథ్ మండలం.

మూడు గంటల కరెంటు సరిపోదు..

తాంసి, నవంబర్ 20 : మూడు గంటల కరెంటుతో మా పొలాలు సాగు కావు. కాంగ్రెస్ నాయకులు చెప్పినట్లు మూడు గంటల కరెంట్‌తో రైతులు బాగుపడరు. మాకు మూడు ఎకరాల పొలం ఉంది. పత్తితోపాటు కూరగాయలు పండిస్తున్నాం. ఇప్పుడున్న ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇవ్వడంతో 5 హెచ్‌పీ మోటర్ లను వాడుతున్నాం. కాంగ్రెస్ మూడు గంటల కరెంట్ ఇచ్చి 10 హెచ్‌పీ మోటర్లను పెట్టిస్తామని చెబుతున్నారు. రైతులందరు ఒకేసారి 10 హెచ్‌పీ మోటర్లను చాలు చేస్తే ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోయి సమీపంలో ఉన్న సబ్‌స్టేషన్ కాలిపోతాయి. రైతులతో పాటు ఇండ్లలో కూడా కరెంట్ కష్టాలు మొదలవుతాయి. మా రైతులకు సర్కారు ఇచ్చే ట్రాన్స్‌ఫార్మర్లు 25 హెచ్‌పీవి ఉంటాయి. గిప్పుడున్న తెలంగాణ సర్కారు 24 గంటల కరెంట్ ఇస్తున్నది. పంటలు మంచిగ పండుతున్నాయ్. దిగుబడి కూడా మంచిగస్తున్నది.

- పిడుమేకల రవి, పొన్నారి, తాంసి మండలం.

మూడు గంటల కరెంటుతో మూలా కూడా తడవదు..

బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినాక 24 గంటల కరెంటుతో ఎలాంటి రంది లేకుండా పంటలకు నీరు ఇస్తు న్నాం. మూడు గంటల కరెంటుతో మూల కూడా తడవదు. మూడు గంటల కరెంటుతో ఎవుసం బం డు చేసుకోవాలే. గత ప్రభుత్వాలు ఇచ్చిన కరెంటుతో ఎన్నో తిప్పలు పడ్డాం. కరెంటు కోసం మోటర్ల దగ్గర పడుకొని రాత్రి, పగలు కాపలా కాస్తు నీరు పెట్టినం. తెలంగాణ ప్రభుత్వం వచ్చి నాక ఈ తొమ్మిది సంవత్సరాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటలు పండిస్తున్నాం. రైతులు సంతోషంగా ఉన్నరు. మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెసోళ్లు మాకద్దు. రైతులకు కష్టాలు తీర్చే ప్రభుత్వానికే మద్దతిస్తాం.

- చెంచాల రాజన్న, రైతు, లక్కారం

ధరణితో తీరిన రంది..

దస్తురాబాద్, నవంబర్ 20 : ధరణితో భూ సమస్యలు లేకుండా అయ్యాయి. ఒకేసారి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ప్రక్రియ నిమిషాల్లోనే పూర్తవుతున్నది. పారదర్శకంగా సేవలు అందుతున్నాయి. రైతులు అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేదు. అరగం టలోనే రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ పూర్తిచేసి పట్టా పాస్‌బుక్, రిజిస్ట్రేషన్ పత్రాలు అందున్నాయి. సమయం వృథా కాదు. ఎవరి చుట్టూ తిరిగే పని లేదు. ధరణి వచ్చాకే రైతు బంధు, రైతు బీమా వచ్చి అండగా నిలుస్తున్నాయి. భూమిని అమ్మాల న్నా, కొనాలన్నా బఱ్ఱుందులు తొలిగినయ్. పైరలేలు లేకుం డా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయ్. భూ సమస్యలకు ధరణితో చెక్ పడింది. అనవసరంగా పిపక్షాలు రాద్దాంతం చేస్తున్నా యి. ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తే రైతుల బతుకులు ఆగమవుతాయి. భూ రికార్డుల భద్రంగా ఉన్నాయి. గతంలో భూములు వివరాలు తెలుసుకోలంటే అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ధరణితో కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరగకుండా రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో సులువుగా చూసుకునే వీలు కలిగింది.

- తేలు తిరుపతి, రైతు, భూత్కూర్.

ధరణి మా భూములకు భరోసా..

ఉట్నూర్ రూరల్, నవంబర్ 20 : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వల్ల మా భూములకు భరోసా కలిగింది. మా పేరిట ఉన్న భూమి మేము సంతకం, వేలు ముద్ర పెడితే తప్పా ఇంకొకరికి మార్పుకాదు. ఇది చాలా మంచిది. గతంతో ఎవరి అనుమతి లేకుండా ఒకరి భూమి మరొకరికి ఇష్టారాజ్యంగా మార్పు చేసేవారు. ఇప్పుడు అలా లేదు. మేము ఉన్నన్ని రోజులు మా భూమి ఇంకొకరికి పోయి అనే భరోసా కలిగింది. ధరణిలో ఎప్పుడైతే అప్పుడు చూసుకోవచ్చు. దీని ప్రకారమే రైతుబంధు కూడా నేరుగా మా ఖాతాలో జమ అయిపోతోంది. ఎవరు ఎన్ని చెప్పినా ధరణి వల్ల మంచి జరిగిందే తప్పా చెడు జరుగలేదు. దీనిని తొలిగించకుండా ఇలాగే కొనసాగించాలే.

- జాడి బింగన్న, రైతు, గంగన్నపేట్.

ధరణిపోతే రైతులకు గోసే..

లక్ష్మణచాంద, నవంబర్ 20 : కాంగ్రెసోళ్లు ధరణిని తీసేస్తమం టున్నరు. ధరణి పోర్టల్ వచ్చిన సంది ఒకే దగ్గర రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ అయిపోతున్నది. రైతులకు తిరుగుడు తిప్పల తప్పింది. ధరణిని రద్దు చేస్తే రైతులు రిజిస్ట్రేషన్ ఆఫీసల వెంబడి తిరగాలే. వీఆర్‌వోలు, పట్వారీల వెంబడి తిరుగాలే. అయినా పని కాదు. ముందు రైతులు ఆఫీసుల వెంబడి తిరగాల్సి వచ్చేది. అయినా పని అయ్యేది కాదు. ఇప్పుడు కేసీఆర్ సర్కారు ముఖ్యమంత్రి అయినంక రైతుల అవస్థలు పోయినవి. కాంగ్రెస్ సర్కారు వస్తే రైతుల తిప్పలు మళ్ల సురు అవుతయి. పటేల్, పట్వారీ వ్యవస్థ లేకుండాపోతున్నరు. రైతులు బ్రోకర్ల వెంబడి, పటేల్, పట్వారీల వెంబడి తిరిగి లంచాలు ఇవ్వాల్సి వస్తది. ఇప్పుడు పటేల్, పట్వారీ వ్యవస్థ ఎందుకు. వారితోటి ఏం పని. నక్కగ నడుస్తున్న పనిని కుంటుపడనీయడానికి కాంగ్రెస్ పార్టీ చూస్తున్నది.

- వై.రాజారెడ్డి, ధర్మారం, లక్ష్మణచాంద మండలం.

ధరణి పోర్టల్‌ను తీసేస్తే.. దళారీ వ్యవస్థ..

పాత పద్ధతి పునరావృతమైతే రైతన్నలకు అరిగోసే..

● పైరవీలు, లంచాలు, పట్వారీ వ్యవస్థ మళ్లీ పుట్టుకొస్తాయి..
● భూ సంస్కరణలను సమాధి చేయాలని చూస్తున్న కాంగ్రెస్
● రైతుతోపాటు, కౌలుదారులకు హక్కులు కల్పిస్తే అభోగతే.. ● ధరణే బాగుందని నినదిస్తున్న కర్షకలోకం

ఆదిలాబాద్/నిర్మల్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ధరణి పోర్టల్‌తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తున్నది. రైతులు వ్యవసాయ భూములు కొనాలన్నా.. అమ్మాలన్నా గతంలో మాదిరిగా దళారులను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా పోయింది. ఆఫీసుల చుట్టూ తిరగడం, అనవసర వ్యయం, ప్రయాసలు తప్పాయి. మీ సేవలో స్లాట్ బుక్ చేసుకున్న తేదీలో రిజిస్ట్రేషన్‌తోపాటు మ్యుటేషన్ కాపీ అందుతున్నది. గతంలో రోజుల తరబడి కాని పని ధరణి ద్వారా నిమిషాల్లో పూర్తవుతుండడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు అధికారుల చేయి తడపనిదే డాక్యుమెంట్లు ముందుకు కదిలేవి కాదు. ఇప్పుడు అదనంగా నయా పైసా ఖర్చు లేకుండా పారదర్శకంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతంలో భూముల వివరాలు సక్రమంగా లేకపోవడంతో గ్రామాల్లో నిత్యం భూ తగాదాలు జరుగుతుండేవి. ఇలాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ఉద్దేశంతో సీఎం కేసీఆర్ భూ రికార్డుల క్రమబద్ధీకరణకు శ్రీకారం చుట్టారు. రికార్డులను ఆన్‌లైన్ చేసి ధరణి పోర్టల్‌లో నిక్షిప్తం చేయడంతోపాటు కొత్త పాస్‌బుక్‌లను అందించారు. ధరణికి ముందు మాన్యువల్ రికార్డులు ఉండగా, ఎవరి భూములు ఎవరికి సొంతమో తెలియని అయోమయ దుస్థితి ఉండేది.

అప్పట్లో రిజిస్ట్రేషన్ ప్రహసనం..

అప్పట్లో రిజిస్ట్రేషన్ ఓ ప్రహసనం. మ్యుటేషన్ చేయించుకోవడానికి నెలల సమయం పట్టేది. ధరణి వచ్చాక నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్.. ఆ వెంటనే మ్యుటేషన్ పూర్తయిన పత్రాలు చేతికందుతున్నాయి. భూముల క్రయవిక్రయాలతోపాటు ధరణి పోర్టల్‌లో భూముల పూర్తి వివరాలు నిక్షిప్తం చేయడం వల్ల రైతులకు అనేక రకాల ప్రయోజనాలు చేకూరుతున్నాయి. ముఖ్యంగా ధరణిలో ఉన్న వివరాల ఆధారంగానే ప్రతి సీజన్‌లో రైతుబంధు సాయాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నది. అలాగే.. రైతుబీమాను వర్తింప జేస్తోంది. రైతుల నుంచి పంట ఉత్పత్తులను కొనుగోలు చేసి ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు జరపాలంటే ధరణి పోర్టల్ వల్లనే సాధ్యమవుతున్నది. ఇలా అన్ని రకాలుగా రైతులకు మేలు చేసేలా ఉన్న ధరణిని.. కాంగ్రెస్ నాయకులు తాము అధికారంలోకి వస్తే రద్దు చేస్తామంటున్నారు. మళ్లీ దళారీ వ్యవస్థను ప్రోత్సహించేలా ఉన్న కాంగ్రెస్ తీరుపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టా పాస్‌బుక్‌లో కౌలుదారు పేరును చేర్చి, రైతుతో సమానంగా వారికి కూడా హక్కులు కల్పిస్తామని రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రైతులు భయాందోళనకు గురవుతున్నారు. కాంగ్రెస్ నేతల మాటలతో ఇక్కడి రైతులు ఎవరు కూడా తమ భూములను కౌలుకిచ్చే పరిస్థితి ఉండదని, దీంతో నోటికాడి బుక్కను దక్కకుండా చేస్తున్న కాంగ్రెస్ నాయకులపై కౌలుదారులు తిరగబడే పరిస్థితి ఉంటుందంటున్నారు. అంతేకాకుండా మళ్లీ పాత పద్ధతిలోనే పటేల్, పట్వారీ వ్యవస్థను తీసుకొచ్చి అనిచీతికి ఆస్కారమిచ్చేలా కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రకటనలపై రైతులు మండిపడుతున్నారు. పకడ్బందీగా ధరణిని అమలు చేసి రైతులకు మేలు చేస్తున్న బీఆర్ఎస్ సర్కారుకే అండగా ఉంటామని రైతులు స్పష్టం చేస్తున్నారు.

ఎన్కటోళ్లకు పట్టాలిస్తే మా బతుకులు ఏం కావాలే..

లక్ష్మణచాంద, నవంబర్ 20 : కాంగ్రెసోళ్లు ధరణిని రద్దు చేస్తామంటున్నరు. పాత పటేల్ పట్వారీ వ్యవస్థను తెస్తామంటున్నరు. భూముల సమస్యలు తీరలేక అప్పటి కాంగ్రెస్ గవర్నమెంట్లు వీఆర్‌వోల వెంబడి కాళ్లరిగేలా తిరిగితిమి. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినంక ధరణిని తీసుకురావడంతో రైతుల బాధలు తప్పినవి. కాంగ్రెస్ గవర్నమెంట్లు భూ సమస్యలకు వీఆర్‌వోలు, దళార్ల వెంబడి తిరగడానికే బతుకులు సరిపోయే. ఇప్పుడు రైతులు ప్రశాంతంగా ఉంటున్నరు. గప్పటి పరిస్థితి మళ్లీ తెస్తే భూములు పట్టాలు ఆగమైతవి. పాతోళ్లకు పట్టాలు ఇస్తమంటరు. వారికి పట్టాలిస్తే మా బతుకులు ఏం కావాలే. లేని పంచాయితీలు పెంచడానికేనా మీకు ఓటేసేది. రిజిస్ట్రేషన్ దగ్గర, మ్యుటేషన్ దగ్గర లంచం ఇచ్చే పరిస్థితి ఉండేది. రిజిస్ట్రేషన్ చేసుకున్నార వీఆర్‌వోలకు, ఎంఆర్‌వోలకు పైసలు ఇవ్వకుంటే పట్టా అయ్యేది కాదు. వీఆర్‌వోలు, ఎంఆర్‌వోల దయ మీద పట్టాలు ఆధారపడేవి. డబ్బులిచ్చినా కొన్నేండ్లకు పట్టాలు వచ్చేవి. మా ఊర్లో అప్పట్లో భూమికొన్న వారికి మ్యుటేషన్ చేస్తామని లంచాలు తీసుకున్న వీఆర్‌వోలు 7వ నంబరు పారం రాయకుండానే పట్టా పాస్‌బుక్‌లు ఇచ్చిరి. ఇప్పుడు ఆన్‌లైన్‌లో చూస్తే అమ్మినవారి పేరే ఉండే. ముఖ్యమంత్రి కేసీఆర్ సారు వచ్చినంక ఆ సమస్యలు తీరిపాయే. గిప్పుడు కాంగ్రెసోళ్లు మల్లా పాత పద్ధతి తెస్తామంటున్నరు. వారి కట్టబొల్లి మాటలు నమ్ముతే చేతుకు ఓటేస్తే రైతుల పరిస్థితి వీఆర్‌వోలు, ఎంఆర్‌వోల చేతులు తడపడానికి సరిపోతది. పట్టా పుస్తకంలో కౌలు రైతుల పేర్లు ఇస్తే కౌలు రైతులు, పట్టా రైతుల పంచాయితీ మొదలైతది. రైతులు ప్రశాంతంగా ఉండడం కాంగ్రెసోళ్లకు ఇష్టం లేనట్లు ఉన్నది.

- గుర్రం బొర్రన్న, పీచర, లక్ష్మణచాందా మండలం.